## ప్రజలంతా సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలి

### -మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 31, ప్రభాతవార్త**

2023సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని, మనసారా కోరుకుంటున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సూచించారు. జిల్లా, రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం ఆయన పేర్కొంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు, జిల్లా ప్రజలు తాము ఎంచుకున్న రంగాల్లో విజయం సాధించాలని ఆశిస్తున్నాన్నన్నారు. ముఖ్యంగ యువత అన్ని సమస్యలను అధిగమించి తాము పెట్టుకున్న లక్ష్యాలను సాధించి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరుతున్నట్లు తెలిపారు. 2023నూతన సంవత్సరం అందరికి కలిసి రావాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు మంత్రి మల్లారెడ్డి తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధన: ఎంపిపి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

విద్యార్థులకు సులభమైన పద్ధతి లో విద్యను అందించాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టిఎల్‌ఎం మేళా కార్యక్రమాన్ని ఆయన సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. స్కూల్ కాంప్లెక్ పరిధిలోని పాఠ శాలల టీచర్లు పాల్గొని విద్యార్థులకు సులభంగా భోధనా చేసి నేర్చుకోవడం వివిధ అంశాలను ప్రదర్శిం చారు. ఎంపిపి మేళాను తిలకించి టీచర్లతో మాట్లాడుతూ కరోనా సమయంలో విద్యార్థులు పాఠశాల లకు దూరమయ్యారని టిఎల్‌ఎం మేళా ద్వారా సులభమైన పద్ధతిలో నాణ్యమైన విద్యను అందించాలని మేళా ఏర్పాటు చేయడాన్ని ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కాలేరు సురేశ్, ఉప సర్పంచ్ ఉప్పు లింగేశ్వరరావు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్‌శాఖలో ఈ-పర్మిట్లు

### -ఆన్‌లైన్‌లో ట్రేడర్లు, కమీషన్ ఏజెంట్ల వివరాలు

### -జీరో దందాకు మరింత చెక్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

వ్యవసాయ మార్కెటింగ్‌లో ఇంకా అక్రమాలను అరికట్టాలనే లక్ష్యంతో ఈ-పర్మిట్లు జారీ చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. జనవరి మూడవ వారం నాటికల్లా ఈ-పర్మిట్లు అమలు చేస్తారని అధికారవర్గాల సమాచారం. ఒక ప్రదేశంలో ఉన్న ట్రేడర్ వివరాలను మరో ప్రాంతంలో ఉన్న ట్రేడర్ ఆన్‌లైన్ ద్వారా తెలుసుకునేందుకు వీలువుంది. ఈ వ్యవహారమంతా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ పక్కాగా ఆన్‌లైన్‌లో వివరాలను పొందుపరుస్తోంది. ఇప్పటికే పలు మార్కెట్లలో ట్రేడర్ల, కమీషన్ ఏజెంట్ల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచినట్లు సమాచారం. దాదాపు 80 శాతం ప్రక్రియ పూర్తయిందని అంటున్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఐదారు మార్కెట్లను ఎంపిక చేసి ఆన్‌లైన్ పర్మిట్ల విధానాన్ని పర్యవేక్షించనున్నారు. ఈ విధానం సత్ఫలితాలు ఇస్తే అంతటా అమలు చేయనున్నారు. మార్కెట్లలో వేళ్లూనుకున్న జీరో దందాను అరికట్టి ప్రభుత్వాలకు భారీగా ఆదాయాన్ని సమకూర్చాలనే లక్ష్యంగా ఈ-పర్మిట్ విధానంపై దృష్టి సారించారు. పొరుగు రాష్ట్రాలకు వివిధ వ్యవసాయ ఉత్పత్తులు జీరోగా తరలుతున్నట్లు సమాచారం. వేరుశనగ, శనగ, పసుపు, వాము, పెసలు, మినములు వంటి పంటలు పలు రాష్ట్రాలలో భారీ డిమాండ్‌లో ఉన్నాయి. కేంద్రం ప్రకటించిన కనీసం మద్ధతు ధరల కన్నా పలు రాష్ట్రాలలో అధిక ధరలు పలుకుతున్నాయి. తక్కువ ధరలకు కొనుగోలు చేసిన వ్యాపారులు ఇతర రాష్ట్రాలకు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. అయితే, అందులో ఎక్కువగా జీరో రవాణా సాగుతున్నట్లు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. త్వరలో అమలు చేయబోయే ఈ-పర్మిట్ల విధానంపై ట్రేడర్లు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## గీతామందిర్‌లో విశేషపూజలు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో శనివారం గీతాజయంతి ఉప పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన అఖండ హరేరామ హరేకృష్ణ నామసంకీర్తన 24 గంటల పాట సాగనుంది. రాత్రి సద్గురువు జన్మదిన వేడుకలు నిర్వహించగా, ఆదివారం ఉదయం 5 గంటలకు రాధాకృష్ణులకు అభిషేకం 9 గంటల నుంచి భగవద్గీత పారాయణ, హారతి, అన్నప్రసాద వితరణ ఉంటుందని భక్తులు పాల్గొనాలని శ్రీమద్భవద్గీతా భక్త సమాజం సభ్యులు కోరారు. సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వారం నుంచి భక్తులకు వెంకటేశ్వరస్వామి దర్శనం కల్పించనున్నట్లు వారు తెలిపారు.

# ఆధ్యాత్మిక జ్ఞానంతోనే ఆనందమైన జీవితం

### -ప్రతి జీవిలో భగవంతుడు ఉన్నాడు -పత్రీజీ ధ్యాన మహాయాగం ముగింపు వేడుకలు

### -పత్రీజీ చైతన్యం కైలాసపురి శక్తిస్థల్‌కు చేరింది : స్వర్ణమాల పత్రీజీ -అంబరాన్నంటిన ధ్యాన సంబురాలు



ధ్యాన ముగింపు వేడుకల్లో పాడుతున్న మధుప్రియ



ముగింపు వేడుకల్లో నృత్యం చేస్తున్న దృశ్యం




పిరమిడ్ నిర్వాహకులను సన్మానిస్తున్న దృశ్యం

**కడ్తాల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

భారతదేశ గొప్పతనం.. ధ్యానమే... ధ్యానంతోనే అందం.. ఆనందం... ధ్యానంతోనే ఆరోగ్యం... సౌభాగ్యం... ధ్యానంతోనే జీవితం మోక్షం... ప్రతి జీవిలో భగవంతుడు ఉన్నాడని పిరమిడ్ వ్యవస్థాపకులు, ప్రపంచ ధ్యాన గురువు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ సతీమణి స్వర్ణమాల పత్రీ అన్నారు. ది హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో 11 రోజుల పాటు డిసెంబర్ 21 నుంచి 31 వరకు కడ్తాల్ మహేశ్వర పిరమిడ్‌లో చేపడుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం, మహిళా ధ్యాన మహాచక్రం-4 వేడుకలు శనివారం 11వ రోజు వేడుకలు ఘనంగా ముగిశాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది ధ్యానులు హాజరై పత్రీజీ శక్తిస్థల్‌కు ధ్యానంతో నివాళులర్పిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి 7.30 గంటల వరకు నిర్వహిస్తున్న ప్రాతఃకాల ధ్యానానికి వేల మంది పిరమిడ్ మాస్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యాన్ని, ధర్మాన్ని అనుసరించి ముందుకు సాగేవారు ఆనందయ జీవితాన్ని, ఆత్మ జ్ఞానాన్ని, దైవానుగ్రహాన్ని పొందుతారన్నారు. చేసే పనిని బట్టి ఫలితం ఉంటుందన్నారు. శ్వాస మీద ధ్యాసతోనే వ్యక్తికి పరిపూర్ణ స్థితి లబిస్తుందని, అది ధ్యానం ద్వారానే సిద్ధిస్తుందన్నారు. ఆధ్యాత్మిక జ్ఞానంతోనే ఆనందమైన జీవితం సాధ్యమవుతుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవ భావంతో మెలుగాలని, అహింస మార్గాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. హింసలేని ప్రపంచం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ధ్యాన సంబురాల్లో భాగంగా పిరమిడ్ ఆవరణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రముఖ సింగర్ మధుప్రియ పిరమిడ్‌ను సందర్శించి ధ్యానం చేశారు. మధుప్రియ పాడిన పాటలు ధ్యానులను అలరించాయి. అనంతరం ఆమె మాట్లాడుతూ గౌతమ బుద్ధిని భార్య పేరు యశోధర దేవి అని, గౌతమబుద్ధుడు సమాజాన్ని వదిలి యోగాన్ని సాధిస్తే ఆమె ఇంట్లో ఉంటూ సంఘాన్ని, కుటుంబాన్ని, పాలన చూసుకుంటూ కుమారుడిని రాజుగా మార్చిన వీరవనిత అని కొనియాడారు. అలాంటి మహిళ నేటి తరం మహిళలకు ఆదర్శం కావాలని ఆమెసూచించారు. యాగానికి సకల సౌకర్యాలు కల్పించిన హైదరాబాద్ ట్రస్ట్ సభ్యులను, సంగీత విద్వాంసులను, ట్రస్ట్ సభ్యులను పత్రీజీ కుమార్తెలు పరిణతి పత్రీ, పరిమళ పత్రీలు ఘనంగా సన్మానించారు. ముగింపు వేడుకల్లో పిరమిడ్ నిర్వాహకులు నృత్యాలు చేసి వేడుకలను ఆనందోత్సవాల మధ్య ముగించారు. రాత్రి 12 గంటలకు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శివరాత్రికి కైలాసపురిలో ప్రారంభించిన అన్నదాత సుఖీభవ ప్రాజెక్టుకు నీరజ విజయభాస్కర్‌రెడ్డి రూ.1.25 లక్షల విరాలాన్ని అందించారు. హైదరాబాద్‌కు చెందిన జయభారతి రూ.1 లక్ష విరాళం అందజేశారు. కళాకారులు, కవులు, ఆధ్యాత్మిక వేత్తలను పిరమిడ్ నిర్వాహకులు సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, పిరమిడ్ మెడిటేషన్ చానెల్ డైరెక్టర్ నవకాంత్, మారం శివప్రసాద్, మేనేజింగ్ ట్రస్టీ బాలకృష్ణ, కంచె రఘురాం, తటవర్తి వీర రాఘవరావు, రాయ జగపతి రాజు, కిషన్‌రెడ్డి,మారిసోలో, అంటోని మాధవి, పత్రీజీ కూతుళ్లు పరిణత పత్రీజీ, పరిమళ పత్రీజీ, ట్రస్ట్ సభ్యులు రాంబాబు, సాంబశివరావు, హన్మంత్‌రాజు, బాలకృష్ణ, నవకాంత్,జయశ్రీ శ్రీరామ్, గోపాల్, దామోదర్‌రెడ్డి, మాధవి, లక్ష్మి, జ్యోతి, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## భైరి నరేష్‌ను కోర్టులో హాజరు పరిచిన పోలీసులు

### -పోలీసుల బందోబస్తుతో పరిగి జైలుకు తరలింపు

**కొడంగల్,డిసెంబర్ 31ప్రభాతవార్త**

అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భైరి నరేష్,డోలు హన్మంతులను పోలీసులు 24 గంటల్లో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా సీఐ శంకర్,ఎస్సై రవిగౌడ్‌లు జిల్లా పోలీసులతో కలిసి శనివారం నిందితులు ఇద్దరిని కొడంగల్ మున్సిఫ్ కోర్టు ప్రథమశ్రేణీ న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు.అనంతరం వారు మాట్లాడుతు ఈనెల 19న కొడంగల్ మండలం రావులపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ అవిష్కరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో అయప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదులు అందడంతో అరెస్టు చేసినట్లు తెలిపారు. న్యాయమూర్తి ఆదేశాలతో నిందితులు ఇద్దరిని పరిగి సబ్‌జైలుకు తరలించడం జరిగిందన్నారు.భైరి నరేష్‌పై ఇప్పటికే వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్, కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో పలు కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. సభలు,సమావేశాలు జరిగే సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ఆహ్వానించరాదని సూచించారు.శాంతికి విఘాతం కల్గించే వ్యక్తులను ఆహ్వానించినా వారిపై సైతం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.అనంతరం పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిందితులను పరిగి జైలుకు తరలించారు.కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌ల సీఐలు, ఎస్సైలు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నిందితులను కోర్టులో హాజరు పరిచేందుకు తరలిస్తున్న పోలీసులు

## ఘట్‌కేసర్ సీహెచ్‌సీలో వైద్యులను నియమించాలని వినతి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రిలో రెగ్యులర్ రేడియాలజిస్ట్, డెర్మటాలజిస్ట్‌లను నియమించాలని కోరుతూ ఆసుపత్రి అభివృద్ది సభ్యురాలు అబ్బగోని మీనాఆనంద్‌గౌడ్ శనివారం రాష్ట్రఆర్థిక, వైద్యఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఆసుపత్రిలో ఇటీవల టిఫా స్కాన్ యంత్రం అందుబాటులోకి తెచ్చినప్పటికి రేడియాలజిస్ట్ లేక గర్భిణీస్త్రీలు ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలకు వెళ్లి మూడువేయిల రుపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని ఆమె మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఆసుపత్రిలో చర్మవ్యాధి వైద్యుల సేవలు అత్యవసరంగా ఉందని చర్మసంబంధిత రోగాలతో చాలామంది ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్నారని తెలిపారు. నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నోస్టిక్‌లో రక్తనమునాలు తీసుకువెళ్లాల్సి వస్తుందని, ఘట్‌కేసర్ సీహెచ్‌లో పరీక్షలు చేయకపోవడంతో పిల్లలు, మహిళలు, వృద్దులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆసుపత్రికి రెగ్యులర్ రేడియాలజిస్ట్‌ను నియమించి టిఫాస్కాన్ సేవలు అందించాలని కోరారు. మంత్రి హరీష్‌రావు ఆసుపత్రి సమస్యలపై సానుకూలంగా స్పందించారని త్వరలోనే అవసరమైన వైద్యులను నియమిస్తామని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, నాయకులు పల్లె విజయ్‌గౌడ్‌లు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.



రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు మీనాగౌడ్

## ఆనందోత్సవాల మధ్య నూతన సంవత్సర వేడుకలు

### -2022 సంవత్సరానికి వీడ్కోలు

### -2023 సంవత్సరానికి స్వాగతం

**కొడంగల్,డిసెంబర్31,ప్రభాతవార్త**

2023 నూతన సంవత్సర వేడుకలను కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతు నూతన సంవత్సరం 2023కు స్వాగతం పలుకుతు వివిధ పాఠశాలల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా స్దానిక కృష్ణవేణీ పాఠశాల,నవీన ఆదర్శ కాన్వెంట్ పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో కేక్‌లను కట్ చేస్తు ఆనందోత్సవాల మధ్య నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు.ఇదిలావుండగా నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా శనివారం సాయంత్రం నుంచే యువకులు,చిన్నారులు కేక్‌లను కొనుగోలు చేసేందుకు బేకరీల దగ్గర సందడి నెలకొంది.ఈ సందర్భంగా యువకులు స్దానిక అంబేద్కర్ చౌరస్తా,వినాయక చౌరస్తా ప్రాంతాల్లో కేరింతలు కొడుతు ఆనందోత్సవాల మధ్య వేడుకలను జరుపుకున్నారు.



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బేకరీలో అమ్మకానికి సిద్దంగా ఉన్న కేక్‌లు

## నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలి : కలెక్టర్ హరీశ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 31, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ సూచించారు. శనివారం ఆయన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరీశ్ పేర్కొంటూ జిల్లా ప్రజలు అన్ని రంగాలలో రాణించి సుఖసంతోషాలతో విలసిల్లాలని సూచించారు. 2023ఆంగ్ల సంవత్సరంలో ప్రజలు కొత్త ఆలోచనలతో సరికొత్త నిర్ణయాలు, ఆశలు,ఆశయాలతో ముందుకు వెళ్లాలని కోరారు. ప్రకృతిలో ఉన్న అందాన్ని, సున్నితమైన భావాలను అందమైన మనస్సును హత్తుకునేలా నూతన సంవత్సరంలో కాకుండ ప్రతినిత్యం జీవితాంతం ఆస్వాదిస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం మరింత ఉన్నతాశయాలను ఏర్పరుచుకుని వాటిని సాధించే దిశగ కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ కొత్త సంవత్సరం వేడుకలను సంయమనంతో జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు.

## మైనార్టీలకు వ్యాపారాల కోసం సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం

### -మూడుచింతలపల్లి మండల ఎంపిఓ,ఇన్‌చార్జి ఎంపిడిఓ రవి

**శామీర్‌పేట, డిసెంబరు 31, ప్రభాతవార్త**

ముస్లీంలు, సిక్కులు, పార్సీలు,బౌద్ధులు, జైనులకు వారికి మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి 2022-2023 ఆర్థిక సంవత్సరంలో వ్యాపారాల కోసం సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతుందని ఆసక్తి ఉన్న వారు ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని మూడుచింతలపల్లి మండల పరిషత్ అధికారి(ఎంపిఒ), ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి సూచించారు. శనివారం ఆయన పేర్కొంటూ మూడుచింతలపల్లి మండలంలోని ముస్లీంలు, సిక్కులు, పార్సీలు, బౌద్దులు, జైనులకు అనుబంధ వ్యాపారాల ఏర్పాటుకు సబ్సిడీతో ఆర్థిక సహాయం మైనార్టీ కార్పోరేషన్ నుంచి అందించటం జరుగుతుందని ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తుదారులు మైనార్టీ కమ్యూనిటీకి చెందిన వారై ఉండాలన్నారు. కుటుంబ ఆర్థిక ఆదాయం 50వేలు ఉండాలని, ఆధార్‌కార్డు లేదా తెల్ల రేషన్‌కార్డు (ఆహారభద్రత కార్డు) ఉండాలన్నారు. ధరఖాస్తుదారులు అందరు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. జనవరి 5వ తేదీలోపు ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని ఆయన సూచించారు. వెబ్ పోర్టల్ హెచ్‌టిటిపి://టిఎస్ఒబిఎంఎంఎస్.సిజిజి.జిఒవి.ఇన్/టిఎస్ఎంఎస్ఎఫ్‌సి వెబ్ సైట్ టిఎస్ఎంఎఫ్‌సి.ఇన్‌లో ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి సూచించారు.

## ఘణాపూర్ గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు



ఘణాపూర్‌లో ఏర్పాటు చేసిన బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్-సర్పంచ్ గోపాల్‌రెడ్డితో సభ్యులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ గ్రామ బాలల పరిరక్షణ కమిటీని శనివారం ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి చైర్మన్‌గా, గ్రామకార్యదర్శి శశికుమార్ కన్వీనర్‌గా నూతన గ్రామ స్థాయి కమిటీని ఎంపిక చేశారు. మేడ్చల్ జిల్లా బాలల పరిరక్షణ సభ్యులు శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, పాఠశాల, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలను కమిటీలో సభ్యులుగా నియమించారు. ఈసందర్భంగా సర్పంచ్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 0 నుంచి 18 సంవత్సరాల బాలబాలికల రక్షణ, సంరక్షణ కోసం ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని, పిల్లల భద్రత అందరి బాధ్యత అన్నారు. ప్రతినెల గ్రామ సభలో బాలబాలికల, మహిళల సమస్యలపై చర్చించడం జరుగు తుందని ఆయన పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి శశికుమార్ మాట్లా డుతూ పిల్లల రక్షణకు, మహిళల భద్రతకు నెలలో గ్రామసభలో చర్చించు కుంటామని, బాలబాలికలపై జరుగుతున్న అఘయిత్యాలపై, బాల్యవివా హాలకు, బడీఈ డు పిల్లలు బడీలో ఉండాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ సభ్యులు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాలికలకు ఏలాంటి సమస్య వచ్చినా 1098కు డయల్ చేయవచ్చని ఈఉచిత టోల్‌ఫ్రీ నంబర్ జాతీయ స్థాయిలో పనిచేస్తుందని తెలిపారు. గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీలో గ్రామం లోని బాల్య వివాహాలు, బడీడు పిల్లలు బడిలో ఉండాలని, పిల్లలు బాలకార్మి కులుగా పనిచేయరాదని, బిక్షాటన చేస్తున్న పిల్లలు కనిపిం చ, తప్పిపోయిన పిల్లల సమాచారం తెలిసినా, పిల్లలపై జరుగుతు న్న లైంగిక వేధింపులు, అఘాయిత్యాలపై, పిల్లల అక్రమ రవాణా, దత్తత ప్రక్రియ, తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు సహకారం అందించడం జరుగు తుందని, కమిటీ చిన్నారుల భద్రతకు ఎంతగానో తోడ్పడుతుందని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, అంగన్ వాడీ టీచర్లు మంజుల, సరోజ, విఒ బాలమ్మ, వార్డుసభ్యులు వర్త్య పవన్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్‌రావు, సతీష్‌కుమార్, అనిల్ రెడ్డి, ఆశావర్కర్ లత, చైల్డ్‌లైన్ సభ్యులు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడుతా

**శంకర్‌పల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

నూతనంగా ఏర్పడిన శంకర్‌పల్లి మున్సిపాలిటీకి అధిక విధులు కేటాయించి అభివృద్ధికి పాటుపడుతానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాద య్య తెలిపారు. శనివారం శంకర్‌పల్లి మున్సిపల్ సర్వసభ్య సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... శంకర్‌పల్లి మున్సి పల్ నూతనంగా ఏర్పడదంతో అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానన్నా రు. మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ మాట్లాడు తూ.... శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని దుకాణ సముదాయానికి కిరా యిలు పెంచాలని జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చాయని దుకాణాల కిరాయిలు పెంచుతామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.వెంకట్ రాంరెడ్డి, కౌన్సిలర్లు సంధ్యా రాణి, ఆశోక్‌కుమార్, పార్శి రాధబాలకృష్ణ, గోపాల్, లక్ష్మమ్మరాంరెడ్డి, ఆశోక్, రాములు, వై.వాణిప్రకాష్, శ్వేతపాండురంగారెడ్డి, కోఆప్షన్ సభ్యులు వెంకట్‌రెడ్డి, మైమూద్, రజనిశ్రీనివాస్, షబానా బేగం, మున్సి పల్ అధికారులు తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

# జాతీయ స్థాయి పోటీలలో విజ్ఞాన్‌భారతి స్కూల్ విద్యార్థులకు అభినందనల వెల్లువ



తూంకుంటలోని విజ్ఞాన్‌భారతి స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడాపోటీలలో విజేతలుగా రాణించటంతో అభినందించిన కరస్పాండెంట్, ప్రిన్సిపల్ అభినందించిన దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 31, ప్రభాతవార్త**

జాతీయ స్థాయి క్రీడా పోటీలలో తూంకుంటలోని విజ్ఞాన్‌భారతి స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో రాణించటంతో ఆ స్కూల్ కరస్పాండెంట్ గోనె హనుమంతరెడ్డి, ప్రిన్సిపల్ బి.జంగారెడ్డి, ప్రధాన ఉపాధ్యాయురాలు గోనె సంగీత, వ్యాయామ ఉపాధ్యాయులు గోనె ప్రశాంత్‌రెడ్డిలు అభినందించారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని విజ్ఞాన్ భారతి స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచిందుకు వారిని వారు అభినందించారు. డిసెంబరు 26నుంచి 29వ తేదీ వరకు తమిళనాడులోని చెన్నై వైఎంసిఎ గ్రౌండ్‌లో జరిగిన ఇండియన్ ఫసిఫిక్ స్పోర్ట్సు ఫెడరేషన్ నిర్వహించినటు వంటి జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిద్యం వహించి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను ఆ పాఠశాల కరస్పాండెంట్, ఎంసిపల్లి మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోనె హనుమంతరెడ్డి, ప్రిన్సిపల్ జి.జంగారెడ్డి, ప్రధాన ఉపాధ్యాయురాలు గోనె సంగీత, వ్యాయామ ఉపాధ్యాయులు గోనె ప్రశాంత్‌రెడ్డిలు పాల్గొని విజేతలుగా రాణించిన విద్యార్థులను అభినందించారు. విజ్ఞాన్‌భారతి స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానం సాధించిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఖోఖో అండర్-17లో బాలికలు మనీషా, యోగిత, టి.మనీషా, వైష్ణవి, నేహా, మౌనిక జ్ఞానద, సంధ్య, ఖోఖో అండర్-12లో బాలికలు అంజలి, వెనిక, ప్రణితరెడ్డి, అండర్-12ఖోఖో బాలురలో సంతోష్ బన్నీ, రామ్ చరణ్, అండర్-14ఖోఖో బాలురలో సాయికుమార్, వికాస్, సంతోష్, విష్ణు, రోహిత, శ్రీహరి, అండర్-17ఖోఖో బాలురు హర్షిత్, హరివర్ధన్, మహేశ్, గౌతమ్, సాయి, పవన్, సుధాకర్‌రెడ్డి, మనోహర్, అండర్-17 వాలీబాల్‌లో బాలురు మల్లిఖార్జున్, శశాంక్, వెంకట సాయి పలువురు ప్రథమ స్థానాల్లో రాణించారు. వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల తరపున వారు అభినందించారు.

## హిందూ దేవతలపై నరేశ్ అనుచిత వ్యాఖ్యలు

### -పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఫిర్యాదు



ఘట్‌కేసర్ ఎస్ఐ రాముకు ఫిర్యాదు చేస్తున్న ఎస్టీ మోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు బిక్కునాథ్‌నాయక్

**ఘట్‌కేసర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

హిందూ దేవతలపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన బైరి నరేశ్‌పై పీడీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బీజేపీ ఎస్టీ మోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు-తమిళనాడు ఇంచార్జ్ నానావత్ బిక్కునాథ్‌నాయక్ శనివారం ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు పీఎస్‌లో ఎస్ఐ రామునాయక్‌ను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా బిక్కునాథ్‌నాయక్ మాట్లాడుతూ ఇతర మతస్థులు దేశంలో అన్ని సౌకర్యాలు అనుభవిస్తూ హిందువులపై దాడులు చేస్తూ మతపరమైన విద్వేషాలను రెచ్చగొడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యే రాజాసింగ్ ఒమత గురువును విమర్శించాడని ఆరోపిస్తూ ఆయనపై హైదరాబాద్ పోలీసులు పీడీ చట్టం కింద కేసు నమోదు చేసి జైలులో పెట్టారని గుర్తు చేశారు. బైరి నరేశ్ వేదిక మీద హిందూదేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసి హిందువులు, అయ్యప్ప దీక్షాపరుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించాడని అతనిపై పీడీ చట్టం పెట్టి జైలుకు తరలించాలని కోరారు. బిజెపి నాయకులు సురేశ్‌నాయక్, కళ్యాణ్, సిహెచ్.ఎస్‌రెడ్డి, శివ, శ్రీనివాస్, జగన్‌నాయక్, తావునాయక్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

**నర్సాపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**నర్సాపూర్, డిసెంబర్ 31.ప్రభాతవార్త:**

తెలంగాణా యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్ళనీయకుండి శనివారం నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులను నర్సాపూర్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. తెలంగాణా పోలీస్ రిక్రూట్‌మెంట్ నియామకాల్లో అవకతవకలు జరుగడం వల్ల అనేక మంది నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఇందుకు నిరసనగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి అధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి నాయకులు రావాల్సిందిగా పిలుపునివ్వడం జరిగింది. ఈ మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లనీయకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. ఈ మేరకు అరెస్ట్ అయినవారిలోనర్సాపూర్ ఎంపిపి జ్యోతిసురేష్‌నాయక్, నర్సాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు డి.ఆంజనేయులు గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు భరత్‌రాజ్‌గౌడ్, ఎన్ఎస్‌యుఐ కన్వీనర్ మణిదీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలంయాదవ్, రశీద్, కొండి దుర్గేశ్, మాణిక్యంగౌడ్, రెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్, యువజనకాంగ్రెస్ నాయకులు ఆనంద్‌కుమార్, అజ్మత్‌బాయ్ తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**నర్సాపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

నర్సాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన నోముల ప్రభాకర్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద 60 వేల రూపాయిలు మంజూరు అయ్యాయి. ఇందుకు సంబందించిన చెక్కును శనివారం నర్సాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్ చేతుల మీదుగా బాధితుడు లింగాపూర్ గ్రామానికి చెందిన నోముల ప్రభాకర్ కు అందజేయడం జరిగింది.నర్సాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్ తో పాటు గ్రామ సర్పంచ్ ఉప్పలపు అశోక్, తుజాల్‌పూర్ గ్రామ మాజీ సర్పంచ్ కల్లూరి ఆంజనేయులు, లింగాపూర్ బిఆర్ఎస్ నాయకుడు లక్ష్మినర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాలాల మండలంలో అట్టహాసంగా ముగిసిన క్రీడా సమ్మేళనం

### -విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎంపిపి బాలేశ్వర్ గుప్తా

**యాలాల డిసెంబరు 31,ప్రభాతవార్త :**

యాలాల మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడా సమ్మేళన కార్యక్రమం శనివారం అట్టహాసంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో వివిధ పాఠశాలల పిల్లలు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి.కార్యక్రమంలో పాల్గొన్న అథితులతో పాటు క్రీడలను విజయవంతం చేయడంలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరినీ ఎంపిపి పూలదండాలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ ఆటల పోటీల్లో మండలంలోని 37 గ్రామాల పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.ఈ క్రీడల నిర్వహణను ఎంపిపి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అథితులుగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజుగౌడు,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సునితా సంపత్,డిఎస్పీ శేఖర్‌గౌడులు హాజరయ్యారు.అనంతరం క్రీడల పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు అథితులు ప్రథమ,ద్వితీయ బహుమతులతో పాటు ఆటల్లో పాల్గొన్న పిల్లలందరికీ ఎంపిపి బహుమతులు అందించారు.ఈ సందర్భంగ ముఖ్య అథితులు మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతంలో మండల స్థాయి క్రీడల పోటీలను నిర్వహించడం హర్షనీయమన్నారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలంటే ఇలాంటి పోటీలు అవసరమన్నారు.క్రీడల పోటీలతో విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం సాద్యంమవుతోందన్నారు.ఈ ఆటల పోటీల నిర్వాహణతో మారు మూల గ్రామాల పాఠశాలల విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను గుర్తించవచ్చునన్నారు.పిల్లలను ప్రోత్సహిస్తే జిల్లా,రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి కనబరచడంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు చొరవ చూపాలని వారు కోరారు. గత ఏడు సంవత్సరాల క్రితం మండల స్థాయి క్రీడలను నిర్వహించగా ఇప్పుడు బాలేశ్వర్ గుప్తా క్రీడా సమ్మేళనం నిర్వహించడం సంతోషకరమన్నారు.క్రీడా సమ్మేళనం విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ఎంపిపి బాలేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే పైలెట్ సహాయ సహకారాలతో మండలంలో రానున్న ఏడాది కూడా మండల స్థాయి క్రీడలను నిర్వహిస్తానని చెప్పారు. మారుమూల గ్రామీణ పాఠశాలల విదార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలనే సంకల్పంతో మండల స్థాయి క్రీడా సమ్మేళనం నిర్వహించడం జరిగిందన్నారు.దీంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థినీ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసే ఆస్కారం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రమేష్,మండల పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి,కో అప్షన్ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్‌బాబా,టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, బస్వరాజ్‌ఆకుల,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీపా నర్సిములు,అనంతయ్య ముదిరాజ్,నాయకులు మెట్లి ఆశన్న,మాజీ సర్పంచు రవీందర్,వివిధ గ్రామాల ఎంపిటిసిలు.సర్పంచులు,మధుసూధన్‌రెడ్డి,నర్సిములు,క్రిష్ణ,వివిధ గ్రామాల పాఠశాలల హెచ్ఎంలు,పిఇటిలు,నాయకలు,కార్యకర్తలు,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం



ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

## అన్ని రూట్లలో బస్సులు నడపాలి: ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని అన్ని రూట్లలో సమాయనికి బస్సులు నడపాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి ఆర్టీసీ అధికారులకు సూచించారు. శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖేడ్ ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని రూట్లలో సరైన సమాయానికి బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్లు వేశామని ప్రజలకు ఇబ్బందులు లేకుండా బస్సులు సరైన సమయానికి నడపాలని సూచించారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఉదయం సాయంత్రం వారికి ఇబ్బందులు లేకుండా సరైన సమయానికి బస్సులు నడపాలని ఆర్టీసీ అదికారులకు సూచించారు.డీఎం మల్లేశయ్య, డిపో సీఐ ప్రవీన్, మార్కెటింగ్ ఇంఛార్జి పాండు ఉన్నారు.

### సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**నారాయణఖేడ్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** పేదలను ఆదుకోవడమే తెరాస ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు.మాధ్వార్ గ్రామానికి చెందిన బాగయ్య కుమారుడు పండరి గత కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగాలేనందున హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రభుత్వం ఆయనకు సీఎం సహాయ నిధి కింద రూ.40,000 వేలు ప్రభుత్వం మంజూరు చేసింది. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారునికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా పండరికి సీఎం సహాయ నిది చెక్కు అందజేశారు. కల్హేర్ జడ్పీటీసీ నర్సింహా రెడ్డి, కౌన్సిలర్లు స్వప్న అభిషేక్ శెట్కార్, మనూరు మండల పార్టీ అధ్య క్షులు విఠల్‌రావు, స్వాములు నర్సింహగుప్త, శ్రీనివాస్‌రెడ్డి, ఓం ప్రకాష్, జ్ఞానేశ్వర్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



గజ్వేల్‌లో ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**గజ్వేల్, డిసెంబర్ 31 (ప్రభాతవార్త):**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం గజ్వేల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు రాజు ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యారంగ సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే ఎస్ఎఫ్ఐ శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు నాచారం శేఖర్, నాయకులు జ్యోతిర్మయి, మహేష్, అబ్దుల్, నిరంజన్, వినయ్, అభిలాష్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజులు జిల్లాలో పోలీసు యాక్టు అమలు

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** 2023 జనవరి 1వ తారీఖు నుంచి 31వ తేదీ వరకు జిల్లాలోని ఆయా గ్రామాల్లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులు ఉంటుందని జిల్లా ఎస్పీ యం రమణకుమార్ సూచించారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతులు లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, సభలు, నిర్వహించరాదన్నారు. ప్రజలకు, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డ వారిపై చట్ట రీత్యా చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# నూతన సంవత్సర వేడుకల్లో ఉత్సాహంగా యువత

**ఘట్‌కేసర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలంలో నూతన సంవత్సర వేడుకలను శనివారం రాత్రి ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీతో పాటు గ్రామాల్లో చిన్నా పెద్దా సంబరాలను ఎంతో వేడుకగా నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా పలు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. అర్ధ రాత్రి 2022 సంవత్సరానికి వీడ్కోలు చెప్పి 2023 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. యువకులు కేరింతలతో బైక్‌లపై విహరించారు. రాత్రి కేక్‌లు కట్‌చేసి అందరికి పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. ఫోన్‌ద్వారా హ్యాప్పి న్యూఈయర్ అంటూ సోషల్ మీడియా ద్వారా సందేశాలను పంపుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఘట్‌కేసర్, ఎదులాబాద్, చౌదరిగూడ, ఘణాపూర్, కొండాపూర్, వెంకటాపూర్, మర్రిపల్లిగూడ, ఎన్ఎఫ్‌సినగర్, వెంకటాద్రి టౌన్‌షిప్ కాలనీ తదితర చోట్ల నూతన సంవత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రైవేటు హస్టళ్లు, బేకరీలు, రెస్టారెంట్‌లలో యువతీ, యువకులు వేడుకలు జరుపుకొని కేక్‌కట్ చేసి తినిపించుకున్నారు. మద్యం దుకాణాలు మందుబాబులతో కిటకిటలాడాయి. మద్యం అమ్మకాలు గతంలో కంటే రెట్టింపు అయ్యాయి. మాంసం, చికెన్, కేకుల విక్రయాలు జోరుగా జరిగాయి. ఘట్‌కేసర్ పట్టణంలో కేక్‌ల దుకాణాలు ఏర్పాటు చేసి కిలో కేక్ 500 నుంచి 700 రుపాయల చొప్పున అమ్మారు. ఘట్‌కేసర్‌లో శనివారం రాత్రి జరిగిన ఆంగ్ల నూతన సంవత్సరం వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ పాల్గొని కేక్‌కట్ చేశారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మున్సిపల్ ప్రజలకు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలందరికి 2023 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ యువజ నంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మల్లేశ్, మైసమ్మగుట్ట డైరక్టర్ కందకట్ల పద్మారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో కేక్‌కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

## సదాశివపేటలో బిజెపిలో భారీ చేరికలు

**సదాశివపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం మద్దికుంట తండా గ్రామస్తులు బిజెపి రాష్ట్ర నాయకులు శివరాజ్‌పాటిల్ సమక్షంలో శనివారం దాదాపు 79మంది యువకులు బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక ముందు కూడా బిజెపిలోకి సంగారెడ్డి నియోజకవర్గం నుండి భారీ చేరికలు ఉంటాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కన్వీనర్ సంగమేశ్వర్, జిల్లా కార్యదర్శి సారా కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ సిహెచ్ సత్యనారాయణ, ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, మండల అధ్యక్షులు అంబదాస్, బిజెవైఎం మండల అధ్యక్షులు అంజియాదవ్, శివకుమార్, అభిలాష్, నాయకులు బ్రహ్మానందరెడ్డి, నగేష్, బబ్లు, వీరగౌతం, అశోక్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బైరి నరేష్‌పై పిడి యాక్ట్ నమోదు చేయాలి

**వర్గల్, డిసెంబర్ 31 (ప్రభాతవార్త):** హిందూ దేవుళ్ళపై, అయ్యప్పస్వామి జీవిత చరిత్రపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పిడి ఆక్ట్ నమోదుచేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం వర్గల్ మండలం గౌరారం రాజీవ్‌రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవుళ్ళపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేయాలంటే భయపడేవిధంగా బైరి నరేష్‌ను శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరారం శ్రీ సీతారామాంజనేయ భజన మండలి బృందం, శ్రీ అయ్యప్ప దీక్షా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసులను సన్మానించి బ్రాహ్మణ సేవా సమాజ్

**న్యాల్‌కల్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** బ్రాహ్మణ సేవా సమాజ్ సంస్థ మండల బాధ్యులు శనివారం హద్నూర్ పోలీసు ఠాణాలో పోలీసులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఉదయం పోలీసు ఠాణాకు చేరుకున్న బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్ దేశ్‌పాండే, జిల్లా కార్యవర్గ సభ్యులు జగదంబారావు కులకర్ణి, న్యాల్‌కల్ మండల ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు జ్యోషి, కార్యవర్గ సభ్యులు బడశేషి శ్రీధర్‌రావు, శ్రీనివాస్‌రావు దేశ్‌ముఖ్, జహీరాబాద్ పట్టణ కార్యదర్శి పరమేశ్వరయ్య అయ్యర్, కులకర్ణి భగవాన్, శ్రవణ్కుల్ తదితరులు చేరుకుని జహీరాబాద్ రూరల్ సిఐ నోముల వెంకటేశ్, ఎస్ఐ వినయ్‌కుమార్‌లను ఘనంగా సత్కరించారు.

## స్వయం ఉపాధితో అభివృద్ధి సాధ్యం

**ఝరాసంగం, డిసెంబరు 31, ప్రభాతవార్త:** స్వయం ఉపాధితో అభివృద్ధి చెందడం తథ్యమని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని ఇస్లాంపూర్ క్రాస్ రోడ్డు సమీపంలో అద్విష్ రాణా కిరణ జనరల్ స్టోర్, టెంటన హౌజ్‌లను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జులాయిగా తిరిగాడకుండా ఏదో ఒక పని చేసుకుంటూ ఉంటే జీవితంలో అభివృద్ధి చెందడం తథ్యమన్నారు. ఉద్యాగాలు కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి పనులను నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు రాంపూర్ ప్రకాశ్, అయుదాల సునీల్, మహేందర్, పాల్గొన్నారు.



బైరి నరేష్‌కు వ్యతిరేకంగా పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న స్వాములు



బైరి నరేశ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న హిందూ సంఘాల నాయకుల దృశ్యం



దుద్దెడలో నరేష్‌ను అరెస్ట్ చేయాలని ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



బైరి నరేశ్‌ను కఠినంగా శిక్షించాలని నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# సంగారెడ్డిలో అయ్యప్ప స్వాముల నిరసనల హోరు

## బైరీ నరేశ్‌ను శిక్షించాలని డిమాండ్, దిష్టిబొమ్మల దహనం

**సదాశివపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** నిష్టతో నియమాలతో అయ్యప్ప మాల వేసుకున్న భక్తుల పట్ల అయ్యప్పస్వామి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల నిరసనగా శనివారం సదాశివపేట పట్టణ కేంద్రంలోని పురవీధుల్లో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద అయ్యప్ప స్వాములు రాస్తారోకో నిర్వహించారు. బైరి నరేష్ అనే వ్యక్తి అయ్యప్పస్వామి జననంపై హిందూ మంతంపై అను చిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ గంట పాటు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. అయ్యప్పస్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన బైరి నరేష్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి శరణు ఘోష చెబుతూ అయ్యప్పస్వామిని నిందించిన బైరి నరేష్ అనే వ్యక్తిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా తరలి వెళ్ళి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బైరి నరేష్‌కు వ్యతిరేకంగా ఫిర్యాదు చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, గురుస్వాములు గోనే శంకర్, నాయుడు, చెన్ బసయ్య, శివ, అనంతిరెడ్డి, ఓదెల ప్రభు, దిడిగే నాగేష్‌తో పాటు నాయకులు శివరా జ్‌పాటిల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

### హద్నూర్‌లో నరేష్ దిష్టిబొమ్మ దహనం

**న్యాల్‌కల్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** హిందువుల మనోభావాలు దెబ్బతినేలా అయ్యప్పస్వామి జననంపై అవహేళనగా కూసిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు శనివారం హద్నూర్ పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఏక్‌నాథ్‌రావు పాటిల్ ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు ఠాణాకు చేరుకుని ఎస్ఐ వినయ్‌కుమార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ముందు నుంచి బైరి నరేష్ దిష్టిబొమ్మను ఊరేగిస్తూ హద్నూర్ గ్రామంలోని హద్నూర్-మెటల్‌కుంట రోడ్డుపై దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

### ఝరాసంగంలో..

**ఝరాసంగం, డిసెంబరు 31, ప్రభాతవార్త:** హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ప్రసంగించిన బైరి నరేశ్‌పై వెంటనే పిడి యాక్టు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాల నాయకులు తహసీల్దార్, ఎస్ఐలకు ఫిర్యాదు చేశారు. శనివారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని రెవిన్యూ కార్యాలయానికి, పోలీసు ఠాణాకు హిందూ సంఘాల నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు బైరి నరేశ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నరేశ్‌పై వెంటనే పిడి యాక్టు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో ఆయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** అయ్యప్ప స్వామిని జననంపై సమాజం సిగ్గుపడేలా, హిందూ సమాజం తలదించుకునేలా ప్రసంగించిన బైరి నరేశ్‌పై పిడియాక్టు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జహీరాబాద్ పట్టణంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ, రాస్తా రోకోను నిర్వహించారు. పట్టణంలోని భవాని మాత ఆలయం నుంచి జాతీయ రహదారి మీదుగా బస్టాండు వరకు హిందూ సంఘాలు, అయ్యప్ప దీక్షాపరులు నరేశ్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వరకు చేరుకుని నరేశ్‌పై కఠిన చార్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందచేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మంకాల్ సుభాష్, హిందూ సంఘాల నాయకులు సాయిరెడ్డి విఠల్‌రెడ్డి, గొల్ల బాస్కర్, నీల రాజేశ్వర్, అల్లాడి కృష్ణ,నామ రవికిరణ్, బండారీ సుధీర్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

### కొండపాకలో..

**కొండపాక, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

హిందువుల దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను వేంటనే అదుపులోకి తీసుకోని ఆరెస్ట్ చేసి శిక్షించాలని దుద్దెడలో అయ్యప్ప సేవా సమితి, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించి అతని దిష్టి బోమ్మను రాజీవ్ రహదారిపై దహనం చేశారు. అతన్ని ఆరెస్ట్ చేయాలని త్రి టౌన్ ఎస్సై శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందు దేవుళ్లు, దేవాలయల బోలికి వస్తై సహించబోమన్నారు. కార్యక్రమంలో దుద్దెడ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ అరెపల్లి మహదేవ్, ఉపాధ్యక్షుడు గోనె రమేష్, ప్రధాన కార్యదర్శి చిలుముల వెంకటేశం, కోశాధికారి రామచంద్రారెడ్డి, సభ్యులు సురేందర్‌రావు, జగదీశ్వర్, కనకరాజు, భజరంగ్ దళ్ కార్యకర్తలు నరహరి, శ్రీకాంత్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కుకునూరుపల్లిలో అర్యవైశ్య సంఘం, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయ్యప్ప స్వాముల సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### బైరీ నరేష్‌ను వెంటనే శిక్షించాలి

**అల్లాదుర్గం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** అయ్యప్పస్వామి, హిందూ దేవుళ్లపై అసభ్యకరమైన పదజాలాలతో అనుచిత వ్యాఖ్యాలు చేసిన బైరీ నరేష్, రెంజర్ల రాజేష్, బాన్సువాడ నర్సింలను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని శనివారం నాడు హిందూ వాహిని సంస్థ ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డిని కలిసి అల్లాదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హిందూ వాహిని సంస్థ కార్యకర్తలు మాట్లాడుతూ హిందూ సమా జంలో మాయని మచ్చతెచ్చే విధంగా అయ్యప్ప భక్తులపై, హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యాలు చేస్తూ సోషల్ మీడియాలలో పోస్ట్ చేసిన బైరీ నరేష్, రెంజర్ల రాజేష్, బాన్సువాడ నర్సింలపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని హిందూ గౌరవాన్ని కాపాడాలని వారు కోరారు. ఇలాంటి సం ఘటలను ఎక్కడ కూడా పునరావృతం కాకుండ ఉండాలంటే వీరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం ఎంపీటీసీ దశరథ్, హిందూ వాహిని సభ్యులు సదానందం, కొంక శ్రీశైలం, ఆకుల రమేష్, మోహన్ రాథోడ్, ఎం దుర్గేష్, కళాయి పాండు, బత్తుల సురేష్, శివ, పాపయ్య, రవి, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుంది

**-తెలంగాణ తాకట్టుపెట్టిన కెసిఆర్‌ను బుద్ధి చెబుతారు**

**-నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వీర్లపల్లి శంకర్**



కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ డిసెంబర్31,ప్రభాతవార్త :**
తెలంగాణ ఉద్యమం పేరుతో అధికారం చేపట్టిన కెసిఆర్ తమ కుటుంబాన్ని బాగు చేసుకోవడం తప్ప తెలంగాణకు చేసింది ఏమి లేదని, 1200 మంది అమరుల త్యాగాల కారణంగా సిద్ధించిన తెలంగాణ మరోసారి కెసిఆర్ చేతిలో మోసపోవడానికి సిద్ధంగా లేదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.శనివారం ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని జనం ఆదరి స్తున్నారని అన్నారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచడంలో ఘోరంగా విఫలమైందన్నారు. కేంద్రంలో బిజెపి సర్కారు నల్లచట్టాలు తెచ్చి రైతులను రోడ్డు పాలు చేసిందని విమర్శించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిజిల్,పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచిందని అలాగే రాష్ట్రంలో ఆర్టిసి బస్ చార్జీలు,కరంటు బిల్లులు,నిత్యవసర వస్తుధరలు పెంచి సామాన్యప్రజలపై మోయలేని భారం మోపాయన్నారు.కాంగ్రెస్ అధినేత,భావి ప్రధాన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతనోత్తెజం వచినచందని అదేస్ఫూర్తితో కార్యకర్తలు సైనికులవలే పని చేస్తున్నారన్నారు. కొత్త ఎడాది 2023లో కాంగ్రెస్‌కు పూర్వవైభవం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా మారిందని చెప్పారు. ఈ ఏడాది అందరికి మంచి జరగాలని సంపూర్ణ ఆరోగ్యంతో, ఐష్టఐశ్వ ర్యాలతో విల్లసిల్లాలని భగవంతుని వెడుకుంటున్నామన్నారు.ఈ సందర్భంగా ప్రజలందరికి 2023 నూతన సంవత్సర పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



**పరిగి డిసెంబర్31,ప్రభాతవార్త :**
పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో ఎస్‌టియుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఎస్‌టియుటిఎస్ నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మహేష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్క రించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడు తూ...సమాజంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎనలేని కృషికి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ఉం టూ ఉపాధ్యాయుల సంక్షేమ మే ధ్యేయంగా పని చేస్తుందని పేర్కొన్నా రు.అనంతరం ఉపాధ్యాయులు ఇష్టగోస్తంగా మాట్లాడుతూ...మన ఊరు మనబడిలో భాగంగా నియోజకవర్గంలో అనేక పాఠశాలలో నిధులు రావడానికి ఎమ్మెల్యే కృషి చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మె ల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు,మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి,ఎంపిపి అరవింద్ రావు,భాస్కర్, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కౌన్సిలర్లు బసిరెడ్డి,ఎండి షఫీ, ఆర్థిక కార్య దర్శి దయాకర్,కనక చారి,యాదయ్య,పరిగి దోమ అధ్యక్షుడు అంజ య్య,ఎండి కాయం తదితరులు పాల్గొన్నారు.

## అందరి జీవితాల్లో వెలుగులు రావాలి

**-న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు**

**నందిగామ డిసెంబర్31,ప్రభాతవార్త :**
నందిగామ మండల ప్రజలకు,పలువురు నాయకులు,ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికి మంచి జరిగి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నందిగామ ఎంపిటిసి,జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి,దేపల్లే కుమారస్వామి గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నేతలు పసుల బుచ్చయ్య,మేకగూడ సూక్యా నాయక్ మండల ఎస్టి సేల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాత్లవత్ శ్రీను నాయక్,మాజీ సర్పంచ్ కావలి కృష్ణలు,కొరుకున్నారు.శోభకృత్ నామ సంవత్సరం ప్రజలందరికి మంచి జరిగి ఎల్లప్పుడు దేవుని ఆశీస్సు లు ,దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. కరోనా నేపథ్యంలో రెండేళ్ల తర్వాత జరుపుకుంటున్న ఈ పండగ కుటుంబీకులతో ఆనందోత్స వాల మధ్య జరుపుకోవాలని కోరారు.

## నర్సరీని పరిశీలించిన టెక్నికల్ అసిస్టెంట్



వనపల్లి గ్రామంలో నర్సరీని పరిశీలిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 31,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వనంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసి న ఉపాధి హామీ నర్సరీని టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్ శనివా రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న నర్సరీలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని అన్నారు. మట్టి ప్యాకెట్లు నింపె పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో 10వేల మొక్కలు పెంచేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారి చేసినట్లు ఆయన వివరించారు. ఇందులో భాగంగా అన్ని గ్రామాల్లో నర్సరీ పనులు ముమ్మరంగ కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టేంట్లు, వనసేవక్‌లు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**తలకొండపల్లి డిసెంబర్31,ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి పథకం పేదలకు వరంగా మారిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన శివలీల,వినోద్‌లకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 20వేల రూపాయలను చెక్కును బిఆర్ఎస్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రయ్య,మస్క వెంకటయ్య,రమేష్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

# ఎస్సీవర్గీకరణపై నాన్చుడు ధోరణి వీడనాడండి

**-ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్**

**నందిగామ డిసెంబర్31,ప్రభాతవార్త :**
ఎస్సీ వర్గీకరణపై కేంద్రం నాన్చుడి దోరణి వీడనాడి,పార్లమెంట్ శీతాకాలి సమావేశంలో ఎస్సీ వర్గీరణ బిల్లును ప్రవేశపెట్టాలని నందిగామ ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్ గౌడ్ మాదిగ డిమాండ్ చేశారు.నందిగామ మండలం సంఘిగూడ గ్రామంలో మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు సాయి కుమార్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి కుమార్ మాదిగలను ఉద్దేశించి మాట్లాడారు...ఎస్సీ వర్గకరణపై కేంద్రంలో బిజెపి సర్కారు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు.సమన్యాయం ,సామాజిక న్యాయం కోసం మాదిగలు హాక్కుల సాధన కోసం పోరాడుతున్న సర్కారు దున్నపోతు మీద వానపడ్డ చంధంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు.జనవరి 6న బెంగుళూరులో జరిగే ఎమ్మార్పిఎస్ జాతీయ మహాసభను మాదిగలంతా భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఎమ్మార్పిఎస్ సంఘీగూడ గ్రామ కమిటీ ఎన్నిక**



సంఘిగూడలో ఎమ్మార్పిఎస్ నూతన గ్రామ కమిటి ఎన్నిక దృశ్యం

సంఘిగూడ గ్రామ ఎమ్మార్పిఎస్ నూతన అధ్యక్షుడిగా మామిళ్లపల్లి మల్లేష్ ఎకగ్రీవంగా ఎన్నికైయ్యారు.ఉపాధ్యక్షుడిగా ఎం.రాజు మాదిగ,అధికార ప్రతినిధిగా శ్రీధర్,ప్రధాన కార్యదర్శి శివ,ఆనంద్,కోశాధికారి, సలహాదారునిగా రాంచెంద్రయ్య,సభ్యులుగా అనిల్,అది,నరసింహులు,యాదయ్య,రవి మాదిగ,రాజు మాదిగ,జంగయనయ మాదిగలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చెన్నగళ్ల అశోక్,సీనియర్ నాయకులు శ్రీను,కర్నూల్ నరసింహ్మా,రాంచేంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బైరి నరేశ్‌పై పిడి యాక్టు కేసు పెట్టాలి

**-అయ్యప్ప మాలధార స్వాముల డిమాండ్**

**-శామీర్‌పేట పిఎస్‌లో ఫిర్యాదు..బైక్ ర్యాలీ**



అలియాబాద్ చౌరస్తా రత్నాలయం వద్ద అయ్యప్పమాలధార స్వాములు, పలువురు నాయకులు పాల్గొని బైరి నరేశ్‌పై పిడియాక్టు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసిన దృశ్యం



రత్నాలయం వద్ద అయ్యప్పమాలధారస్వాములు, హిందూవాహిణి, భజరంగధళ్, విహెచ్‌పి, పలువురు భక్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 31, ప్రభాతవార్త**
శ్రీఅయ్యప్ప స్వామిపై వ్యంగ్యంగా, వివాదస్పదంగ మాట్లాడిన బైరి నరేశ్‌పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిడి యాక్టు కింద కేసు నమోదు చేయాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగ ఆయన మాట్లాడటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు శ్రీఅయ్యప్పమాలధార స్వాములు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు రోడ్డుపై బైఠాయించి ఆంధోళన వ్యక్తం చేస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. శనివారం శామీర్‌పేట మండలంలోని రత్నాలయం వద్ద అయ్యప్పమాలధార స్వాములు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని బైరి నరేశ్ చేసిన తీరును తీవ్రంగ ఖండించారు. ఈ విషయంపై శామీర్‌పేట పోలీసులకు కూడ ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బైరి నరేశ్‌పై చట్టపరంగ పిడి యాక్టు కింద కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీన్ని నిరసిస్తూ రత్నాలయం వద్ద గల రోడ్డున రాస్తారోకో చేసి ఆ తరువాత నిరసనలు తెలియజేశారు. అదే విధంగ అలియాబాద్ చౌరస్తా రత్నాలయం నుంచి శామీర్‌పేట, తూంకుంటలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయం వరకు అయ్యప్పమాలధార స్వాములు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు బైక్ ర్యాలీ నిర్వహించి నిరసనలు తెలియజేశారు.కార్యక్రమంలో శ్రీఅయ్యప్పస్వామి గురుస్వాములు, మాలధార స్వాములు, అయ్యప్పస్వామి భక్తులు, పలువురు విహెచ్‌పి, భజ రంగదళ్, హిందూవాహిని, బిజెపి, బిజెవైఎం పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 420 పార్టీగా మారిన బీఆర్ఎస్

**కొత్తూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**
ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుండి బీజేపీ పార్టీలో చేరిన కొత్తూర్ మండలంలోని కోడిచెర్ల గ్రామ సర్పంచ్ వెంకటొరెడ్డి గ్రామాలాభివృద్ధి కోసం నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామ సర్పంచ్ ఖాతాలలో జమా చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సర్పంచులకు ఏమాత్రం తెలియకుండా రాత్రికి రాత్రి దారి మళ్లించడంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈవిషయమై ఆయన శనివారం నియోజకవర్గ ప్రాంత విలేకరులతో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలోని గ్రామ సర్పంచ్ ఖాతాల్లో జమైన కేంద్ర ప్రభుత్వం నిధులు సర్పంచ్లు ఎవరికి తెలియకుండా రాత్రికి రాత్రే దారి మళ్లిస్తే గ్రామాల అభివృద్ధి ఏ రకంగా చేపట్టాలని ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ సర్పంచ్‌కు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు విడుదల చేయకపోవడంతో కుటుంబ పెద్ద లాంటి గ్రామ సర్పంచ్‌లు గ్రామ ప్రజల అభివృద్ధి కోసం తమ సొంత ఆస్తులను అమ్మి అప్పులు చేసి తమ స్వంత నిధులను వెచ్చించి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి ఆ అప్పులు తీర్చడానికి నిధులు విడుదల కాక బిల్లులు చెల్లించకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఈ ఆత్మహత్యలతో వారినే నమ్ముకుని ఉన్న వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఈ పాపం బీఆర్ఎస్ ప్రభుత్వానిది కాక ఇంకెవరిదని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవా ్వల్సిన నిధులను ఇవ్వకపోగా కేంద్రం నుంచి వచ్చిన నిధులను కూడా ఎవరికి తెలియకుండా రాత్రికి రాత్రి దారి మళ్లిస్తే దేశాభివృద్ధికి పట్టుగొమ్మలైన గ్రామాల అభివృద్ధి ఏరకంగా సాధ్యమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గత ప్రభుత్వాల హయంలో కూడా సర్పంచ్‌గా పనిచేశానని ఆరోజుల్లో ఇలాంటి వ్యవస్థ లేదని గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం రావాల్సిన నిధులు సకాలంలో సులభ పద్ధతులలో వచ్చేవని దీంతో సకాలంలో బిల్లుల చెల్లింపు సాధ్యమయ్యేదని కానీ ప్రభుత్వ బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడ డానికి వీలుగా డిజిటల్ చెక్ డిజిటల్ చెక్ సంతకాల రూపంలో వ్యవస్థను విధానాలను అన్నింటిని సమూలంగా మార్చివేసి సర్పంచ్‌లు జీవితాలతో ఆడుకుంటుందని గ్రామాల అభివృద్ధిని కుంటుపడేలా చేస్తుందన్నారు. ఈరాష్ట్ర ప్రభుత్వాన్ని పాలిస్తున్న భారత పార్టీకే చెందిన సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కూడా ఆ పార్టీ నాయకత్వం ఏమాత్రం చెల్లించడం లేదని దుయ్యబట్టారు.

ఈపరిస్థితి మారాలంటే అవినీతికి తావు లేకుండా ఎంతో నిబద్ధతతో దేశాన్ని పాలిస్తున్న బీజేపీ పార్టీ రాష్ట్రంలో కూడా అధికారంలోకి రావాలని అప్పుడే అన్ని పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరు బీజేపీ పార్టీకి ఓటేసి రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి తీసుకురావాలన్నారు.

## గాలిగూడ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు



నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 31,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట పాటలో చిందులేశారు. 2022సంవత్సరానికి విడుకోలు తెలుపుతు 2023సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు నూతన ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బైరీ నరేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి



**నాగారం డిసెంబర్31,ప్రభాతవార్త :**
నాగారం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు బుద్దవరం వేణుగోపాల్ గారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పైన కీసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఘనపురం శ్యామ్‌సుందర్ శర్మ మాట్లాడుతూ...హిందువుల మనోభావాలను దెబ్బతీసినటువంటి బైరి నరేష్‌ని వెంటనే అదుపులోకి తీసుకొని పీడి యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై తీవ్రంగా కఠిన శిక్షలు అమలు చేయాలని కోరారు.కోట్ల మంది ఆరాధ్య దైవం అయ్యప్ప స్వామి ఎంతో నియమ నిష్టలతో మాలదారణ వేసి అయ్యప్ప కొండకు వెళ్తుంటారు ఎంతో మహిమాన్వితమైన అయ్యప్ప స్వామిపై ఇలాంటి వ్యాఖ్యలతో హింధువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఇప్పటికైనా హిందువులు పార్టీలకతీతంగా అందరూ స్పందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 4వ.వార్డు కౌన్సిలర్ బుద్ధవరం లక్ష్మి,కేశవరెడ్డి,జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి భువనేశ్వరి ,నాగరాజ్ ఉపాధ్యక్షుడు కొండేటి రాంరెడ్డి,జెమ్మళ్ళ ప్రవీణ్,దుర్వాసుల సుందర్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండేటి లక్ష్మారెడ్డి,నాగరాజ్ యాదవ్,ఏనుగు మునీశ్వర్ రెడ్డి,ఎలసాని నవీన్ యాదవ్,ఏనుగు నరేందర్ రెడ్డి, ఈగ భరత్‌ముదిరాజ్,ఎలసారి మణికిరణ్ యాదవ్,మధు గౌడ్,పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ



జగ్గంగూడ గ్రామానికి చెందిన బుద్ధి రత్నకర్‌కు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ చేసిన జగ్గంగూడ సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి,పాల్గొన్న ఉపసర్పంచు బుద్ధి శ్రీనివాస్, నాయకులు, తదితరులు

**శామీర్‌పేట, డిసెంబరు 31, ప్రభాతవార్త**
జగ్గంగూడ గ్రామానికి చెందిన బుద్ధి రత్నాకర్‌కు ఆరోగ్య పరీక్షలు, చికిత్సల కోసం ఆర్థిక సహాయంగ సిఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు కావటంతో ఆ చెక్కును జగ్గంగూడ గ్రామ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి బాధితునికి అందజేశారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామంలో బాధితులు బుద్ధి రత్నాకర్‌కు సిఎం రిలీఫ్ ఫండ్ కింద 31వేల రూపాయలు మంజూరు కావటంతో ఆ చెక్కును సర్పంచు అందజేశారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో సిఎంరిలీఫ్‌ఫండ్ చెక్కు అందినట్లు ఆయన తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం సిఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు చేసి ఆదుకుంటుందని సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచుతో పాటు ఉపసర్పంచు బుద్ధి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అనిల్‌రెడ్డి, వార్డుసభ్యులు నాయకులు పసుల జహంగీర్, ఎల్ల మహేశ్, జింకల రమేశ్, సాయిరెడ్డి, ఎల్లకుమార్, చందుపట్ల రాంరెడ్డి, మేడసాని కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**కొడంగల్,డిసెంబర్ 31ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థినిలే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్దులకు చక్కటి బోధనతో అలరించారు.డీఈఓగా సరిత పూజ,ఎంఈఓగా అంబిక,ఎస్ఓగా జ్యోతి, మధురిలతో పాటు పలువురు విద్యార్ధినిలు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ శ్రవంతితో పాటు ఉపాధ్యాయులు స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రతిభ కనబర్చిన అంబిక,జ్యోతి,కే.లావణ్య, జీ.సం గీత, బీ.సిరి,డి.శిరీషలను అభినందిస్తు బహుమతులు అందజేశారు.



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

## అట్టహాసంగా సాగుతున్న చండీయాగం



యాగంలో పాల్గొన్న 15వ వార్డు కౌన్సిలర్ లక్ష్మణ్ దంపతులు

**ఆమనగల్లు, డిసెంబర్31, ప్రభాతవార్త:**
పట్టణంలోని అంగడి బజార్ శ్రీహనుమాన్ దేవాలయంలో జరుగుతున్న చండీ యాగం పూజలు అట్టహాసంగా భక్తిశ్రద్దల మధ్య వైభవంగా సాగుతున్నాయి. శతరుద్ర పాశుపత సహిత చండీ యాగం శనివారం నాటికి నాల్గువ రోజుకు చేరుకున్నాయి. డిసెంబర్ 28 నుండి జనవరి 1వరకు చండీ యాగం ఆధ్యాత్మిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. పూజారి తలుపూరి రామకృష్ణ నేతృత్వంలో జరుగుతున్న యాగం పూజలకు వివిధ ప్రాంతాలకు చెందిన పురోహితులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మాజీ ఎంపిపి తల్లోజు లలితవెంకటయ్య పర్యవేక్షణలో పూజలు దిగ్విజయంగా సాగుతున్నాయి. యాగం పురష్కరించుకుని ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాల కాంతులతో ఆలయం విరజిల్లుతుంది. కాగా నాల్గువ రోజు జరిగిన భైరవ పాశుపత సహిత చండీయాగంలో 15వ వార్డు కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ దంపతులు, వర్తక సంఘం అధ్యక్షులు కండె పాండురంగయ్య దంపతులు, సత్యసాయి సేవా సమితి కన్వినర్ దొంతు శ్రీను దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలకు హాజరైన భక్తులకు నిర్వహకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు పాపిశెట్టి రాము, పండితుడు తలుపూరి సుదయ్య, భక్తులు బికుమాండ్ల బుచ్చయ్య, కంచరి కృష్ణయ్య, మేడిశెట్టి శ్రీధర్, కండె సాయి, కండె భాస్కర్, కండె సుమన్, బికుమాండ్ల సుధాకర్ ఉన్నారు.

## యువజన కాంగ్రెస్ ముందస్తు అరెస్టు



యువజన కాంగ్రెస్ శ్రేణులను అరెస్టు చేసిన ఆమనగల్లు పోలీసులు

**ఆమనగల్లు, డిసెంబర్31, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామకాలలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునిచ్చింది. ముట్టడి దృష్ట్యా ఆమనగల్లు పోలీసులు మండల, పట్టణ యువజన కాంగ్రెస్ శ్రేణులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంది. యువజన కాంగ్రెస్ నాయకులు కృష్ణానాయక్, రాఘవేందర్, అలీమ్, రాజులను శనివారం తెల్లవారుజామునే అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈమేరకు కృష్ణానాయక్ మాట్లాడుతూ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని అణగదొక్కాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఉద్యమాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సమస్యలపై ఉద్యమించే పరిస్థితి లేకుండా పోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ నియామకాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలు నిరుద్యోగుల పాలిట శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడటం మానుకోకపోతే ప్రజా ఉద్యమంతోనే సమాధానం చెబుతామని హెచ్చరించారు.

## రాష్ట్ర బిజెవైఎం అదనపు కార్యదర్శిగా నీలకంఠం పాండు



**తలకొండపల్లి డిసెంబర్31,ప్రభాతవార్త :** నాపై నమ్మకంతో తెలంగాణ బిజెవైఎం అదనపు రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని నిలకంఠం పాండు పేర్కొన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ....నాపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,మాజీ జాతీయ కమిషన్ సభ్యులు ఆచారి ,బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్,జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహ రెడ్డి బిజెవైఎం కార్యాలయం కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని రాబోయే రోజుల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు.ఆయనను మండలంలోని పలువురు బిజెపి నాయకులు కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు.

## రాయలసీమ క్షత్రియ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నాగారం డిసెంబర్31,ప్రభాతవార్త :**
నూతన సంవత్సరంలో రాయలసీమ క్షత్రియ అసోసియేషన్ సభ్యులు ఐక్యమత్యంతో విజయం సాధించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చౌరస్తా రెట్రో అండ్ బ్యాంక్విట్ హాల్ రెస్టారెంట్‌లో 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గత ఏడాది మంచి చెడులను మరచి నూతన సంత్సరంలో ప్రజలందరికి మంచి జరగాలని చైర్మన్ చంద్రారెడ్డి కోరారు. మన ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌లో రాజుల వంశం ఎంతో గొప్పదన్నారు.వారి పరిపాలన మానవాళికి స్ఫూర్తి దాయకమని స్వతంత్ర పోరాటంలో అల్లూరి సీతారామ రాజు చేసిన త్యాగం మరువలేదన్నారు.అనంతరం ప్రజలకు నాయకులకు శ్రేయోభిలాషులకు నూతన సంత్సరం శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,అన్నం రాజు సురేష్,పారిశ్రామికవేత్త,కె.రవి శంకర్, రాజు,ముఖ్య సలహదా రులు పిఆర్‌పి రాజు,ప్రధాన కార్యదర్శి కె.నరేంద్ర కుమార్ రాజు, కోశాధికారి ఆర్, సుబ్బరాజు,రాయలసీమ క్షత్రియ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**ఆమనగల్లు, డిసెంబర్31, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామానికి చెందిన పుట్టి బాలయ్య అనారోగ్యంతో కన్నుమూసాడు. శనివారం బాధిత కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు, అభిమానులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సుంకిని రాఘవేందర్‌రెడ్డి పంపిన రూ. 5వేలను ప్రతినిధులు బాధిత కుటుంబానికి అందజేశారు. కాగా నియోజకవర్గంలో ఐక్యత ఫౌండేషన్ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. అందులో భాగంగానే బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిందని ప్రతినిధులు రాంనుంతల మాజీ సర్పంచ్ శ్రీరాములు తెలిపారు. కార్య క్రమంలో యాదయ్య, శేఖర్, గిరి, తావుర్య, రవి, వెంకటయ్య తది తరులు పాల్గొన్నారు.

## వాల్మీకి నగర్ ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తాండూరు పట్టణంలోని వాల్మీకి నగర్ రేణుకా ఎల్లమమ్మ ఆలయంలో బోనాల పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్స వాలకు రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు శుభప్రద్ పటేల్‌ను శాలువాతో సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ...ఎల్లమ్మ అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తాండూరు ప్రాంత ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవార్ల ను కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, నాయకులు నరేష్ మహారాజ్, యు. రమేష్, ప్రభాకర్ గౌ డ్, బంటారం సుధాకర్, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ దరిమిది రవి, కమిటీ సభ్యులు పూజారి పాండు, సునీల్, పరిమళ నాయకులు బాలు, రాము గౌ డ్, ఇందూరు కూర్వ బాలు, నరేష్ గౌడ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవతలను కించపర్చిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలి



షాబాద్‌లో ధర్నా చేస్తున్న అయ్యప్ప స్వాములు

**షాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** హిందూ దేవతలను కించపర్చిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని అయ్యప్ప సేవా సమితి నాయకులు నర్సింలు, దేవేందర్‌రెడ్డి, సురేష్ తెలిపారు. శనివారం షాబాద్‌లో అయ్యప్ప స్వాములు రోడ్డుపై బైఠాయిం చి నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు బైరి నరేష్ హిందూ దేవి, దేవతలను అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. భారతదేశం విభిన్న సంస్కృతులకు ఆచార సంప్రదాయాలకు నిలయం ఎవరి నమ్మకం వారిదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో చదువు కుం టూ మేథావి ముసుగులో మామత ఆచార సంప్రదాయాలపై ముఖ్యం గా హిందూ మతంపై నీవు చేసిన వ్యాఖ్యలు హిందూ మత ఆచార సంప్ర దాయాల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, అతనిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కిరణ్, భజరంగ్‌దళ్ కన్వీనర్ రమేష్, ఆయా గ్రామాల అయ్యప్ప స్వాములు, నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**షాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** అయ్యప్ప స్వాములకు హైతాబాద్ గ్రామంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహమ్మద్ బురాన్ శనివారం (బిక్ష) అన్నదానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కులమతాలకతీతంగా అందరూ కలిసికట్టుగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణం ఏర్పడుతుంద న్నారు. ఒకరి మతాలను, సంప్రదాయాలను మరొకరు గౌరవించుకుని ముందుకు నడవాలన్నారు. హిందూ, ముస్లింలు, సోదర భావంతో ఉండి, ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకోవాలన్నారు. తా ము గత కొన్ని ఏళ్లుగా అయ్యప్ప స్వాములతో కలిసి భక్తిశ్రద్ధలతో పూజ చేసి వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈకా ర్యక్రమంలో గురుస్వామి గోపాల్‌రెడ్డి, స్వాములు రాజుగౌడ్, దేవేంద ర్‌రెడ్డి, చాకలి సత్యం, టేకుల మహిపాల్‌రెడ్డి, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, హైతాబాద్ మాజీ సర్పంచ్ ఆర్.శే ఖర్, వడ్ల సతీష్‌చారి, ఆశోక్‌గౌడ్, సత్యంయాదవ్, మండలి శేఖర్ ఉన్నారు.

## వీరాంజనేయు స్వామి పరిసరాల్లో మొరం వేయించిన సర్పంచ్



మొరం పోయిస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** శ ంకర్‌పల్లి మునిస్పల్ 14వ వార్డులో వీరాంజనేయ స్వామి ఆలయ పరిసరాలను శంకర్‌పల్లి మున్సిపల్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు జూల కంటి పాండురంగారెడ్డి శుభ్రం చేయించి మొరం పోయించారు. ఈకార్య క్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు కృషి చేయాలి

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి**

**కొందుర్గు, డిసెంబర్ 31, (ప్రభాతవార్త) :** పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేయాలని భారతీ య జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి కోరారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి పార్టీని పటిష్టం చేయాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామంలో బూతూ గ్రామ కమిటీలను నియమించాలని కోరారు. ఆ తర్వాత గ్రామాల వారిగా బూతు కమిటీల ఏర్పాటు కోసం కన్వీనర్లను నియమించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు కోమరబండ శ్రీశైలం, నాయకులు శివారెడ్డి, వడ్ల చంద్రశేఖర్, ఇసారి సత్యనారాయణ, సున్నాల అంజయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భూపాలచారి

# రూ.60లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

**ఆమనగల్లు, డిసెంబర్31, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి ఆదర్శ మున్సి పాలిటీగా తీర్చిదిద్దుతామని చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య అన్నారు. ప్రజల మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యతిస్తు న్నామని, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజి నిర్మాణాలు, పారిశుధ్య చర్యల వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వారు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 60లక్షలతో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజి పనులను ప్రారంభించారు. నుచ్చుగుట్టతండాలో రూ. 25లక్షలతో సిసిరోడ్లు, 15లక్షలతో అండర్ డ్రైనేజి, 11వ వార్డులో రూ. 20లక్షలతో అండర్ డ్రైనేజి పనులను శనివారం జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి సమక్షంలో స్థానిక కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలంయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు మున్సిపాలిటీ పరిధిలోని సంప్రదాయ పద్దతిలో పూజలు నిర్వహించి పనుల కు శ్రీకారం చుట్టారు. అనంతరం ఆచారితో కలిసి చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్దిలో ప్రజలు భాగ స్వామ్యం కావాలని సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని వారు ప్రజలకు సూచించా రు. మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతు న్నాయని, రాబోవు రోజులలో అన్ని ప్రాంతాలలో అభివృద్ధి చర్యలు తీసుకుం టామని హామి ఇచ్చారు. అనంతరం కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని 11వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె వివరించారు. అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యతిస్తూ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రజల కు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారం చూపాలని జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు , చెక్కాల లక్ష్మణ్, చెన్నకేశవులు, గోరటి నర్సింహ్మా, శ్రీకాంత్‌సింగ్, జెనిగల గిరియాదవ్, దుడ్డు రాములుయాదవ్, తోట నర్సింహ్మా, దుడ్డు పర్వ తాలుయాదవ్, సముద్రాల వెంకటేశ్‌యాదవ్, వడ్డె పెద్దయ్య, బండ్ల నారా యణయాదవ్, యండి అక్తర్, ఏలె మల్లేశ్, మస్న సత్తయ్య, ఏలె యాదమ్మ, గంజి శ్రీను, గంజి నర్సింహ్మా, జల్లెల జంగయ్యయాదవ్, బైకని శేఖర్‌యాదవ్, బాల్‌రాజ్, బైకని శేఖర్‌యాదవ్, బాల్‌రాజ్, బిట్ల కొండల్‌రెడ్డి, ఈశ్వరయ్య తదితరులు ఉన్నారు.



ఆచారితో కలిసి పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య



11వ వార్డులో అండర్ డ్రైనేజి పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

# అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**-సంఘటనపై ఎమ్మెల్యే ఖండించకపోవడం విచారకరం**
**-బైరి నరేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి**
**-మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి**

**కొడంగల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త** అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఓ మతం దేవుళ్ళ ను కించపరిచేలా వాఖ్యానించిన బైరీ నరేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన కొడంగల్‌లో విలేక రులతో మాట్లాడుతూ... అయ్యప్ప స్వామిపై నాస్తిక సంఘం అధ్యక్షులు భైరి నరేష్ అనుచిత వ్యాఖ్యలపై స్పందించారు. హిందు దేవుళ్ళపై అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. సమాజంలోని వ్యక్తులు ఇతర మతస్తుల మనోభా వాలు దెబ్బతీసేలా, వారిని రెచ్చగొట్టేలా మాట్లాడకూడదని అన్నారు. ఈనెల 19న తన స్వగ్రామం రావులపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమని, అయితే అదే సమయంలో ఓ మతం ప్రజల దేవుళ్ళను కించపరిచేలా అసభ్యకరంగా మాట్లాడడం సరికాదన్నారు. అదే సమయంలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బైరీ నరేష్ వాఖ్యలను ఖండించక పోవడం విచారకరమన్నారు. అయ్యప్పస్వామికి దేశంలో లక్షలాది మంది భక్తులు ఉన్నారని, తాను కూడ 5 సార్లు అయ్యప్పస్వామి మాల ధరించానని, అలాంటి అయ్యప్పస్వామి పుట్టకపై కించపరిచేలా వాఖ్యలు చేయడం భావ్యం కాదన్నారు. తక్షణమే అయ్యప్పస్వా మిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భైరి నరేష్‌పై కేసు నమోదుతో కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీడీఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు లోకూర్తి జయతీర్థాచారీ, పీఏసీఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సరాఫ్ శ్రీనివాస్, అయ్యప్ప భక్తులు టీ. గోపాల్, బుక్క విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

# బహుజనులు ఏకం కావాలి...బిఎస్పీ అధికారంలోకి రావాలి

**-బిఎస్పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయార్య క్షత్రియ**



**మొయినాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** బహుజనులందరు ఏకమైతేనే బిఎస్పి అధికారంలోకి వస్తుందని తెలంగాణ రాష్ట్ర బిఎస్పి పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా విజయార్య క్షత్రియా అన్నారు, బహుజ నులు ఒకదాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు, శనివారం చేవెళ్ల బిఎస్పి పార్టీ ఆఫీసులో చేవెళ్ల నియోజకవర్గం బిఎస్పి పార్టీ అధ్యక్షులు రాజ మహేంద్ర వర్మ అధ్యక్షతను మొయినాబాద్ మండల కమిటిని నియమించారు, ఈ కార్యక్రమం నిర్వహించారు, మొయినాబాద్ మండల బిఎస్పి మండల కార్యదర్శిగా మండలంలోని అమ్డాపూర్ గ్రామానికి చెందిన కోళ్ళ అజేయ్ కుమార్‌ను ఏకగ్రీవంగా నియమించారు, హిమాయత్‌నగర్ గ్రామానికి చెందిన విక్రమ్‌రాయ్‌ను మండల్ వైస్ ప్రసిడెంట్‌గా నియమించారు, మండలంలోని అజీజ్‌నగర్ గ్రామానికి చెందిన దర్గ ప్రసాద్ ఈసి మెంబర్‌గా విజయార్య క్షత్రి య చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి విజయార్య క్షత్రియ మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే బిఎస్పి పార్టీతోనే సాధ్యమౌతుందన్నారు, ఎన్నో సంవత్సరాల తరబడి బహుజన సిద్దాంత కోసం పనిచేస్తున్నామని బిఎస్పి పార్టీతో బహుజనులకు మంచి రోజులు వస్తాయన్నారు, డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంతరం బహుజనులైన ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ అగ్రవర్ణ పేదల కోసం నిరంతరం కంటిమీద కునుకులేకుండా పనిచేస్తున్నాడని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఎస్పి పార్టీలో చేరడంతో నూనత వరవడికి నాందిపలుకుతుందని యువకులంతా బిఎస్పి వైపు మొగ్గుచుపుతున్నారన్నారు, కాన్సిరామ్, సిద్దాంతం దేశంలోని అన్ని రాష్ట్రాలోకి తీసుకెళ్తామన్నారు, బిఎస్పి తోనే భారత రాజ్యాం గం రక్షింపబడుతుందన్నారు, కాన్షీరామ్ చేసిన గోప్ప రాజనీతి వేల ఏండ్ల నుండి అనిచివేతకు గురైన కూలాలను ఏకం చేసి బహుజన రాజ్యాం తీసుకో చ్చారని, తెలంగాణ రాష్ట్రంలో కోన్ని ఉన్నత కూలాలచేత పీడింపబడిని కూలా లు బిఎస్పి నీడలోకి రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో రాజమహేంద్ర వర్మ, విక్రమ్ రాయ్, విక్రమ్ రాయ్, దర్గప్రసాద్ తధితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



ఘట్‌కేసర్‌లో గౌడ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో గౌడ సంఘం, కౌండిన్య యువజన సంఘం క్యాలెండర్లను ఆవిష్క రించారు. పట్టణంలో గౌడ సంఘం కమ్యూనిటీ భవనంలో జరిగిన కార్యక్ర మంలో ఘట్‌కేసర్ గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నాయకులు, కౌండిన్య యువజన సంక్షేమ సంఘం సభ్యులు 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా గౌడ సంఘం అభివృద్ధి, కార్యక్ర మాలపై చర్చించి క్యాలెండర్లను సభ్యులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, సహకార సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్, కీసరగుట్ట ట్రస్టుబోర్డు డైరెక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, నాయకులు లగ్గోని రమేశ్‌గౌడ్, బండ్ల గూడెం కిషోర్‌గౌడ్, దేశం మల్లేశ్‌గౌడ్, అబ్బగౌని నాగరాజుగౌడ్, బండారి జగదీ శ్వర్‌గౌడ్, రాంపల్లి జగదీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో ప్రశాంత వాతావరణం

**-భైరి నరేష్ వ్యాఖ్యలు ఖండించిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి**

**కొడంగల్, డిసెంబర్ 31ప్రభాతవార్త** భైరి నరేష్ అనే వ్యక్తి గత వారం రోజుల క్రితం కొడంగల్ నియోజకవర్గంలోని రావులపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని హిందవుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఇతరులను కించపరిచేలా వివాదస్పదంగా చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఖండించారు. శనివారం ఆయన ఫోన్‌లో విలేకరు లతో మాట్లాడుతూ... తక్షణమే నిందితుడిని అదుపులోకి తీసుకోవాలని జిల్లా ఎస్పీ కొటిరెడ్డితో మాట్లాడడం జరిగిందన్నారు. నిందితుడి అచూకి లభ్యం కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తాం అని చెప్పడంతో 24 గంటల్లోనే అదుపులోకి తీసుకున్న కొడంగల్, వికారాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగంకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అలాగే భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదనిసమాజంలో అందరు సమానమే అని అన్ని మతాలను గౌరవించాలని అందరు సోదర భావంతో కలిసి మెలసి ఉండాలన్నారు.

## శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేత



**నాగారం డిసెంబర్31, ప్రభాతవార్త :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ. వార్డు రేణుక జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తపస్వీ ఉమెన్ ఎంప వర్మెంట్ అండ్ ఎంప్లాయ్మెంట్ కార్యక్రమంలో 30మందికి 45 రోజులు కుటు శిక్షణ ఇవ్వడం జరిగింది. శనివారం శిక్షణ పొందిన మహిళలకు చైర్మన్ చంద్రారెడ్డి చేతులు మీదుగా సర్టిఫికెట్ల అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రరెడ్డి మాట్లాడుతూ...ఇలాంటి ఉచిత శిక్షణ కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందని మహిళలు స్వసక్తితో ఎదగాల్సిన అవస రం ఉందని నిలబడే శక్తి ప్రతి ఒక్కరికి రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్ రేణుక జగన్మోహన్ రెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రావు, తపస్వి ఆర్గనైజర్ ప్రెసిడెంట్ సుశీల వారి బృందం సభ్యు లు, మహిళలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు బిఆర్ఎస్ నేతల ఆర్థిక సహాయం

**ఆమనగల్లు, డిసెంబర్31, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం సీతారాంనగర్ తండా సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. హైదరాబాద్ నగరం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్న లక్ష్మణ్ నాయక్ తన నివాస గృహానికి చేరుకున్నారు. జడ్పిటిసి అనురాధపత్యనాయక్, బిఆర్ఎస్ నేతలు నేనావత్ పత్యనాయక్, మండల రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు నిట్టనారాయణ, రాంనుంతల ఎంపిటిసి సరితపంతు నాయక్, సర్పంచ్ మంగమ్మయాదయ్య, ఏఎంసి డైరెక్టర్ రమేశ్‌నాయక్, సోమ్లనాయక్, రైశల్‌నాయక్, కళ్యాణ్ నాయక్, వినోద్‌కుమార్‌లు లక్ష్మణ్‌నాయక్, గణేశ్‌నాయక్‌ను కలుసుకుని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని కాంక్షిస్తూ రూ. 42వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యు లకు అందజేశారు.



బాధితునికి ఆర్థిక సహాయం చేస్తున్న జడ్పిటిసి అనురాధపత్యనాయక్

## పెంటారెడ్డికి సిఎం రిలీఫ్‌ఫండ్ అందజేత



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

**దోమ. డిసెంబర్ 31 ప్రభాతవార్త :** దోమ మండల పరిధిలోని గూడుర్ గ్రామానికి చెందిన పెంటారెడ్డి గొంతు క్యాన్సర్‌తో బాదపడుతున్నాడు. ఆసుపత్రిలో చికిత్సకోసం అప్పులు చేశాడు. అయినప్పటికి వ్యాది తగ్గకపోవడంతో ముఖ్యమంత్రి సహాయనిది కోసం దరఖాస్తు చేశాడు. దింతో 60000 వేలు ముఖ్యమంత్రి సహాయనిది మంజు రు అయ్యింది. పెంటారెడ్డి టిఆర్ఎస్‌పార్టీ వ్యక్తికాదు, ఇతరపార్టీకి చెందిన వ్యక్తి అని దోమ మండల టిఆర్ఎస్ ముఖ్యనేత ఒకరు పెంటారెడ్డికి వచ్చిన చెక్కు ను ఇవ్వడంలో నిర్లక్ష్యం చేశాడు. దింతో సోషల్‌మీడియాలో, టివిల్లో వైరల్‌గా మారింది. విషయాన్ని గమనించిన పర్గి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి కల్పించుకొని సమస్యను పరిష్కరించారు. మంజురు అయ్యిన 60 వేల చెక్కును శనివారం తన నివాసంలో పెంటారెడ్డికి అందజేశారు. ఈకార్యక్రమంలో దోమ మండల వైస్‌యంపిపి మల్లేశం, బోంపల్లి ఉపసర్పంచ్ రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప కొండకు బయలుదేరిన స్వాములు



**ఆమనగల్లు డిసెంబర్31, ప్రభాతవార్త :** ఆమనగల్లు అయ్యప్పకొండ వద్ద స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమలైకి బయల్దేరారు. శనివారం అయ్యప్ప నామస్మరణతో అయ్యప్పకొండ మారుమో గిపోయింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వాముల ఆశీర్వాదా లు తీసుకున్నారు. శబరికి బయలుదేరిన వారిలో స్వాములు హిందు శ్రీశైలం, టిల్లు యాదవ్, జిఎస్‌టీ ప్రవీణ్, సిద్దార్థ, నిఖిల్, నరేష్, మల్లేష్, ఉన్నారు.

## బైరి నరేష్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు**

**కుల్కచర్ల డిసెంబర్ 31, ప్రభాతవార్త :** హిందువులపై హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నాస్థిక సంఘం అధ్యక్షుడు బైరి నరేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రె స్ పార్టి మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు తెలిపారు. శనివారం వికా రాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ హిందూ దేవుళ్లను విమర్శిందం, ప్రతి ఒక్కరికి ఫ్యాషంగా మారిందని ప్రజాస్వామ్య దేశంలో అన్ని కులమతాలు సమానమేనని అంబేద్కర్‌ను మేము అభిమాని స్తుంటే సర్వ శక్తులకు అతీతమైన హరిహర మహదేవుడు అయ్యప్పను తూలనాడడం హిందూ మనోభావాలను దెబ్బతీయడమేని అది పునరావృతం అయితే హిందూ ఆగ్రహ జ్వాలకు బలి కావడం తప్పదని ఆయన హెచ్చరిం చారు. అంబేద్కర్ వాదులమంటూ అంబద్కర్ దేవుడైతే అది మీ పద్ధతులలో ప్రకటించాలే కాని హిందూవులను అవమానిస్తేనే అంబేద్కరిస్టులము అనుకుం టే అది సిగ్గుమాలిన చర్య అని ఆయన విమర్శించారు. ఏ కార్యక్రమం జరిగి నా అంబేద్కర్‌ను తలుచుకోకుండా ఉండమని వైరుధ్యాలు ఏర్పడితే సహిం చేది లేదని ఆయన హెచ్చరించారు. కలిసి మెలిసి ఉన్న మా కుటుంబాలను బైరి నరేష్. రెంజర్ల రాజేష్ వంటి వ్యక్తులు మనస్పర్ధలు తీసుకువస్తున్నారని అంబేద్క ర్ సమాజం దీనిని ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## బైరి నరేష్ దిష్టిబొమ్మ దహనం



దిష్టి దహనం చేస్తున్న యువకులు

**దోమ. డిసెంబర్ 31 ప్రభాతవార్త :** మతాలను కించపరిచే విదంగా మాట్లాడిన బైరి నరేశ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని దోమ మండల పరిధిలోని దొంగయెన్కెపల్లి గ్రామ యువకులు కోరారు. శనివారంనాడు గ్రామములోనరేశ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవ్వరి మతాలను వారు గౌరవించుకోవాల ని అన్నారు. ఇతర మతాలను వారి మనోబావాలను అగౌరవ పరచిన నరేశ్ లాంటి వ్యక్తులను ఇక ముందు అలామాట్లాడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టి అంజనేయులు, దమ్మి నర్సిము లు, కమ్మరి నాగేంద్ర, మల్లేశం, కమ్మరి సత్యనారాయణ, శేరిమాదవరెడ్డి, శివకు మార్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# శరణు ఘోషతో మారుమోగిన పదునేట్టంబాడి ఆశ్రమం

**- ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ**
**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**బషీరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ఎక్మాయి గ్రామ పదునేట్టంబడి ఆశ్రమంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ను గురుస్వామి అంబాప్రసాద్ శనివారం నాడు ఘనంగా నిర్వహించా రు. అంతకుముందు అయ్యప్ప స్వామి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి తాండూర్, బషీరాబాద్, పెద్దముల్, యాలాల్ మండలా లతో పాటు కర్ణాటక రాష్ట్రం నుండి అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజ అనంతరం గురుస్వామి అంబాప్రసాద్ మాట్లా డుతూ నిర్విరామంగా అయ్యప్ప మాల ధారణ 18వ యేటా కావటంతో మహా పడిపూజను నిర్వహించినట్లు తెలిపారు. అయ్యప్ప మాలధారణ అంటే పూర్వజన్మ సుకృతమే అన్నారు. అయ్యప్ప మాలధారణ చేయటం అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి స్థలాన్ని విరాళం చేసిన రుక్కమ్మ కుటుంబానికి అయ్యప్ప స్వాములు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప ఆలయ అభివృద్దికి భక్తులు నిధులను విరాళంగా అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు కేశవ రెడ్డి, సాయిలుగౌడ్, నారా యణ గౌడ్, అయ్యప్ప స్వాములు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

